విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, డిసెంబర్ 2024

ఫీల్డ్ అసిస్టెంట్‌కు న్యాయం చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం నందు శీలం దేవదాస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న ఇతనిపై ముసలిమడుగులో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్ పని ఆశించి శీలం దేవదాసును ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం నుండి తొలగించుటకు ఈయనకు సంబంధం లేని ఆరోపణలు రాసి డి.డబ్ల్యు.ఎం.ఏ పిడికి ఇచ్చిన ఫిర్యాదు పత్రమును ఆత్మకూరు క్లస్టర్ ఏ.పీ.డికి విచారణ నిమిత్తము ఫిర్యాదు పత్రములు ఇవ్వడం జరిగింది ఏపీడి ఏపీఓ ఈసీ టెక్నికల్ అసిస్టెంట్లుల సమక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారులు ఫిర్యాదుదారులు అందరూ కుమ్మక్కై చేయని తప్పులు అన్నియు ఫీల్డ్ అసిస్టెంట్ మీద మోపి ఫీల్డ్ అసిస్టెంట్ శీలం దేవదాస్ ని తొలగించుటకు కుట్రలు చేయడం నేరం అంటూ సిపిఐ ఆత్మకూరు డివిజన్ కార్యదర్శి టీ.ప్రతాప్ అన్నారు. నాయకులకు అధికారులు భయపెట్టి అమాయకులు అయిన శీలం దేవదాస్ ఫీల్డ్ అసిస్టెంట్ ను 11/12/2024 వ తేదీన పిడి సస్పెండ్ చేయడం సరి అయినది కాదు తొలగించడం క్షమించరాని నేరం సంబంధిత విషయాలపై ఎంపీడీవో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ ఈసీ వీలు అందరూ కాదు అని కేవలం ఫీల్డ్ అసిస్టెంట్ కు బిల్లులు చేసే అధికారము స్థాయి లో ఫీల్డ్ అసిస్టెంట్ అమలు చేయగలడా కావున నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి స్పందించి శీలం దేవదాస్ సస్పెండ్ పై జిల్లా కలెక్టర్ తో చర్చించి ఫీల్డ్ అసిస్టెంట్ దేవదాసు కు ఇచ్చిన సస్పెండ్ ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయించాలి. ఎందుకంటే కొత్తపల్లి మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లను స్కూలులో స్కావెంజర్లుగా వంట మనుషులుగా గ్రీన్ అంబాసిడర్లను డీలర్లను తొలగించకుండా ఉన్నత అధికారులకు ఆదేశాలు ఇచ్చి చిరు ఉద్యోగులను కాపాడినారు కనుక ఎంపీగా కొత్తపల్లి మండలంలో మీ పట్ల ఎందరికో అభిమానం ఉన్నది ఈ విషయము మా పరిశీలనలో తేలినది ఉపాధి హామీ పథకం కేంద్ర పరిధిలోనిది కనుక ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లకు మీరు తోడుగా ఉండి అన్యాయంగా అక్రమంగా ఫీల్డ్ అసిస్టెంట్ లను ను తొలగించకుండా ఉన్నత అధికారులకు తెలియజేయండి ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తెచ్చిన రిపోర్టును నంద్యాల పార్లమెంటు సభ్యులు ఎంపీ బైరెడ్డి శబరి సమగ్రముగా విచారణ చేయించి సంబంధిత అధికారులైన జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు ఆత్మకూరు క్లస్టర్ ఏపీ డి ఎంపీడీవో ఏపీవో ఈసీ టెక్నికల్ అసిస్టెంట్ లపై కఠినమైన చర్యలు తీసుకొనవలసినదిగా నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి ని జిల్లా ఉన్నత అధికారులను డిమాండ్ చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ పై తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ సిపిఐ తాలూకా కార్యదర్శి టి ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉదృతం చేస్తాం అన్నారు.

సుప్రీంకోర్టు చారిత్రాత్మక నిర్ణయంపై హర్షం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అఫ్ ఇండియా జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు జడ్జిల సుప్రీం కోర్టు బెంచ్ చారిత్రాత్మకమైన తీర్పు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. ఈ బెంచ్ లో జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాధన్ ఉన్నారు. 1991 లో పార్లమెంట్ చేసిన "ప్లేసెస్ ఆఫ్ వర్షిప్ యాక్ట్" పై ఒక నెల రోజుల్లో తమ అభిప్రాయాన్ని తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దేశంలోని ఏ మజీద్, మదరసాల మీద కోర్టుల్లో విచారణలు జరపొద్దని, తీర్పులు ఇవ్వొద్దని సర్వేలు చేయొద్దని దేశంలోని కింది కోర్టులను ఆదేశించింది. జ్ఞాన్ వ్యాపి, మధుర, సంభల్, అజ్మీర్ దర్గాలపై ఎలాంటి విచారణ, సర్వేలు చేయొద్దని ఉత్తర్వులను జారీ చేసింది. ఈ చారిత్రాత్మకమైన, సాహసోపేతమైన నిర్ణయం వల్ల దేశంలో, హిందూ ముస్లిం మజీద్, మందిర్ వివాదాలకు ఫుల్ స్టాఫ్ పడి శాంతిభద్రతలు నియంత్రణలోకి

రానున్నాయి. అలాగే ఆర్టికల్ 141 ప్రకారం సుప్రీం తీర్పు ను దేశంలోని అన్ని కోర్టులు, ప్రభుత్వ యంత్రాంగం పాటించాలని, తప్పనిసరిగా అమలు చేయాలని నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, గౌరవాధ్యక్షులు అబులైస్, కో కన్వీనర్ సద్దాం హుస్సేన్, అబ్దుల్ సుభాన్, ట్రెజరర్ ఆడిటర్ బాషా, మీడియా ప్రతినిధులు ఉస్మాన్ బాషా, జాకీర్, ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబాఫక్రుద్దీన్, జేఏసీ సభ్యులు మునీర్ అహ్మద్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

శీలం శ్రీనివాస్‌కు అన్నమయ్య సేవా రత్నా అవార్డు

విశాలాంధ్ర - పాములపాడు : 65వ ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల

సందర్భంగా మండలానికి చెందిన ఎం పి దివ్యంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శీలం శ్రీనివాస్ కు అన్నమయ్య సేవా రత్నం అవార్డును రాజంపేట పట్టణంలో విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం రాజంపేట వారి ఆధ్వర్యంలో ఘనంగా అవార్డుల ప్రధానోత్సవ చేశారు.పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామానికి చెందిన శీలం.శ్రీనివాస్ కు దివ్యాంగులకు చేస్తున్నటువంటి విశిష్ట సేవలను గుర్తించి, నిర్వాహకులు శాలువా కప్పి, సర్టిఫికెట్, మెమెంటో చేతికిచ్చి, అన్నమయ్య సేవా రత్న అవార్డును ప్రధానం చేయడం జరిగింది.ఈ అవార్డు గ్రహీత శీలం.శ్రీనివాస్‌కు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

రైతుల ప్రభుత్వం : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : కూటమి ప్రభు త్వం రైతుల ప్రభుత్వమని రోడ్లుభవనాల శాఖ మంత్రి బీసీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తెలు గుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని అలాగే రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని వైసిపి మాదిరి అన్నదాతలను నట్టేట ముంచే ప్రభుత్వం మాది కాదని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మాటకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత వైసిపి పెట్టిన ధాన్యం బకాయి 1674 కోట్లు విడుదల చేసి అన్నదాత కళ్ళల్లో చిరునవ్వులు నింపిన ఘనత మా కూటమి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. వరదల్లో పంట నష్టం రెండు వేల నుంచి పదివేలకు పెంచి నాలుగు లక్షల మందికి 601 ఒక కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 85.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంటే అందులో ఇప్పటికే 3193 కోట్లు విలువైన 13.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2.03 లక్షలు రైతులు నుండి సేకరించడం 48 గంటల్లోనే 100% చెల్లింపులు చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కిందన్నారు. పంట ఉత్పాదకత ఉత్పత్తిపై దృష్టి పెట్టడంతో ఏ ఏడాది 15 సాధించడం జరిగిందన్నారు. రెండు విడతల్లో 1.85 లక్షల మంది రైతులకు 28 5.56 కోట్లు ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేసిందన్నారు. 5072 క్వింటాల విత్తనాలను 1.97 లక్షల మందికి 80 శాతం సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు. 9.10 లక్షల సిసిఆర్సి కార్డులు మంజూరు చేయడం ద్వారా కౌలు రైతులు 2848 కోట్లు పొందేందుకు కౌలు రైతులు అర్హత సాధించారన్నారు. ఆరు నెలల సమయంలోనే ఇన్ని చేసినప్పటికీ వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు స్వేచ్ఛగా ధర్నాలు చేయడానికి అవకాశం ఇచ్చిందని గత వైసిపి ప్రభుత్వం టిడిపి నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తే అక్రమ కేసులతో టిడిపి నాయకులను నిర్బంధించిందని గుర్తు చేశారు.

ఉపాధి కల్పనకు అడుగులు : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: గత వైసిపి ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలో భాగంగా గ్రామపంచాయతీకి సంబంధించిన రూములు వేలం వేయకుండా నిలిపివేశారు. ఈ మేరకు పట్టణంలోని ప్రజలకు వ్యాపారస్తులకు ఉపాధి కల్పన కోసం నిలిచిపోయిన రూములను పునర్ ప్రారంభం చేయాలని సంబంధిత అధికారులకు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. పట్టణంలోని వివిధ వీధుల్లో ఉన్న గ్రామపంచాయతీకి సంబంధించిన రూములు ఎక్కడైతే నిరుపయోగంగా ఉన్నాయో వాటిని సంబంధిత అధికారులకు ప్రపోజల్ పంపి వాటిని అనుమతి తీసుకుని వేలం వేసి ఇటు గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చేలా అటు వ్యాపారస్తులకు ఉపాధి కలిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, ఈవోపిఆర్డి బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, సర్పంచు మహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఎగువ అహోబిలం క్షేత్రంలో విషాదం

కొండపై నుంచి క్రింద పడిన భక్తుడు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలం ఎగువ అహోబిలంలో తీవ్ర విషాద సంఘటన చోటుచేసుకుంది.. నల్లమల కొండపై నుంచి దూకి శనివారం గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.. ఎగువ అహోబిలంలోని గరుడాచలం-వేదాచలం కొండల నడుమ ఉన్న ప్రహ్లాదబడి సమీపంలోకి చేరుకున్న వ్యక్తి అక్కడ నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొందరు యాత్రికులు ఈ దృశ్యాన్ని గమనించి వీడియో తీశారు. కొండపైనుంచి కాలుజారి కింద పడ్డాడా లేదా ఆత్మహత్య చేసుకున్నాడా అన్న విషయం తెలియాల్సి ఉంది.

విలేఖర్లపై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర - డోన్ రూరల్: విలేఖర్ల పై దాడి చేయడం హేయమైన చర్య అని డోన్ జర్నలిస్టులు తెలిపారు. కడప జిల్లా వేములలో విలేకర్లపై జరిగిన దాడులకు నిరసన గళం విప్పారు.ఈ నేపథ్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుండి డీఎస్పీ కార్యాలయానికి ర్యాలీ నిర్వహించారు.అనంతరం డీఎస్పీ కార్యాలయం దగ్గర టౌన్ సిఐ ఇంతియాజ్ భాషాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్లు విజయ్ మోహన్ నాయుడు,నాగరాజు మాట్లాడుతూ సమాజం కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా పని చేసే విలేకర్ల పై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రింట్ మీడియాఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈనెల 17న జాబ్ మేళా

విశాలాంధ్ర - ప్యాపిలి : ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెల ప్రతి నియోజకవర్గంలో ఒక జాబ్ మేళా నిర్వహించాలని ఇందులో భాగంగా ఈనెల 17న ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా మండలి సమైక్య భవనం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు మూడు కంపెనీలు ఐటీఎం సిల్క్, అకాడమి, క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ ప్రైవేట్ లిమిటెడ్, నవభారత్ ఫర్టిలైజర్స్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనుటకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన ఇతర వివరముల కొరకు ఫోన్ నెంబర్లు 9542643747,7981238237 అను నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

ఉప్పలపాడు సాగునీటి సంఘం ఎన్నిక వాయిదా

విశాలాంధ్ర-అవుకు : మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఇన్చార్జితహసిల్దార్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 13 సాగునీటి సంఘాలు ఉండగా ఉప్పలపాడు హయత్ ఖాన్ చెరువు సాగునీటి సంఘం తప్ప అన్నిటికీ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.34 గుండ్ల సింగవరం సాగునీటి సంఘం చైర్మన్ గా గుడే సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్గా నాగ శేషమ్మ, 35 గుండ్ల సింగవరం సాగునీటి సంఘం చైర్మన్‌గా కె నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ గా మునగల రఘునాథ్ రెడ్డి, గొల్లలేరు సాగునీటి సంఘం చైర్మన్గా సాయికిరణ్ రెడ్డి, వైస్ చైర్మన్ గా చిన్న కంబయ్య, శివవరం సాగునీటి సంఘం చైర్మన్గా కాట్రెడ్డి పరమేశ్వరమ్మ, వైస్ చైర్మన్గా భూపాల్ రెడ్డి, చెన్నంపల్లి సాగునీటి సంఘం చైర్మన్గా గంగుల వెంకటసుబ్బారెడ్డి, వైస్ చైర్మన్గా వల్లపురెడ్డి బాలపుల్లారెడ్డి, చనుగొండ్ల సాగునీటి సంఘం చైర్మన్ గా దివి రెడ్డి వీర ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ గా వల్లపు రెడ్డి పరమేశ్వర్ రెడ్డి, అవుకు పాలేరు సాగునీటి సంఘం చైర్మన్ గా పశావుల ప్రభాకర్, వైస్ చైర్మన్ గా మేకల మదన గోపాల్, అవుకు తిమ్మరాజు చెరువు సాగునీటి సంఘం చైర్మన్ గా సేగు వెంకటరమణయ్య,వైస్ చైర్మన్గా దూదేకుల ఫాతిమాభి, సంఘ పట్నం కోటావాణి చెరువు సాగునీటి సంఘం చైర్మన్ గా ఐ వి పక్కీరారెడ్డి, వైస్ చైర్మన్ గా భక్తుల పెద్ద ఈశ్వర్ రెడ్డి, మెట్టుపల్లి బల్లకుంట చెరువు సాగునీటి సంఘం చైర్మన్గా దూదేకుల దస్తగిరి, వైస్ చైర్మన్‌గా వై పార్వతమ్మ, వేములపాడు సాగునీటి సంఘం చైర్మన్ గా వై శ్రీనివాసులు వైస్ చైర్మన్గా లింగాల శివుడు, కునుకుంట్ల దీక్షితుల చెరువు సాగునీటి సంఘం చైర్మన్‌గా వెంకటరామిరెడ్డి, చైర్మన్గా రమణయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అన్నారు.సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

సాగునీటి ఎన్నికపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు

అధికారులే ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ఆగ్రహం..

4ఏకగ్రీవ ఎన్నిక,5వది వివాదాస్పదంగా మారిన ఏకగ్రీవ ఎన్నిక..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలో నాలుగు సాగునీటి సంఘాలు ఏకగ్రీవం కాగా, మరో సంఘం ఏకగ్రీవ ఎన్నిక మాత్రం వివాదాస్పదంగా మారింది. మండల పరిధిలో ఉన్న ఐదు సాగునీటి సంఘాల చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ఎన్నిక నిర్వహణను శనివారం అధికారులు చేపట్టారు. కొలిమిగుండ్ల, అబ్దుల్లాపురం,తిమ్మనాయుని పేట, ఎర్రగుడి సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. హనుమంతు గుండం సాగునీటి సంఘం ఏకగ్రీవ ఎన్నిక మాత్రం వివాదాస్పదంగా మారింది. అక్కడ బలమైన వైసీపీ నాయకులు ఉండడంతో అధికార పార్టీ వర్గానికి చెందినవారు ఏవిధంగా అయినా సాగునీటి సంఘం చైర్మన్ పదవిని దక్కించుకునేలా పావులు కదిపారు. సాగునీటి సంఘం పరిధిలో మొత్తం 300 మంది ఓటర్లు ఉండగా 6 మంది సభ్యులను ఎన్నుకోవడానికి 13 మంది నామినేషన్లు వేశారు. ఉదయం 9:45 నుండి 10 :15 వరకు నామినేషన్లను స్వీకరించి, 10 :15 నుండి 10:30 వరకు నామినేషన్లు పరిష్కరించి పదిన్నర నుండి ఎన్నిక నిర్వహించాల్సి ఉన్న ఎన్నికల అధికారులు తాత్సారం చేశారు. 11 :25 గంటలకు వైసీపీ మద్దతు దారులైన 6, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన 1 నామినేషన్లు నో డ్యూస్ పత్రాలు లేకపోవడంతో తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. దీంతో టిడిపి మద్దతుదారులు 6 మంది వేసిన నామినేషన్లు ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు. దీంతో గ్రామంలో వైసీపీ నాయకులు అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్రజాస్వామ్యన్ని ఎన్నికల అధికారులు, పోలీసులే అపహాస్యం చేశారని వైసిపి నాయకుడు సత్తి గారి రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఎన్నిక ఎప్పుడూ చూడలేదని, అధికారులే మండల కేంద్రంలో టిడిపి నాయకులు చెప్పినట్లు ఎంపిక చేసి ఉంటే గ్రామంలో ఇంత హడావుడి ఉండేది కాదన్నారు. కావాలనినో డ్యూస్ పత్రాలు లేకపోవడంతో తమ వర్గ నామినేషన్లను తిరస్కరించడం హస్యాస్పదమన్నారు. అధికార పార్టీ నాయకులు గెలవలేమని తెలిసే రెవెన్యూ పోలీసులను అడ్డుపెట్టుకుని దొడ్డి దారిన ఏకగ్రీవం చేసుకున్నారన్నారు. సభ్యులుగా ఎన్నికైన వారికి భూమి లేదని సాగు నీటి సంఘంలో ఓటర్లే కాదనిఆయన ఆరోపించారు. సాగు నీటి సంఘం ఓటర్లతో కలిసి ఆయన కొద్దిసేపు అధికారుల తీరుపై ఎన్నిక విధానంపై నిరసన వ్యక్తం చేశారు. నో డ్యూస్ పత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించకపోవడం పట్ల అధికారులపై కూడా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ చేయాలనుకున్న వారికి అధికారుల నిర్ణయం తీవ్ర నిరుత్సాహం పరుస్తున్నది. హనుమంతు గుండం సున్నితమైన గ్రామం కావడంతో సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలోపోలీసులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

ఐదు సంఘాలకు : కొలిమిగుండ్ల సాగునీటి సంఘం చైర్మన్ గా గోపాల్ రెడ్డి, అబ్దుల్లాపురం చైర్మన్‌గా బోడెద్దుల విశ్వనాథ్ రెడ్డి, ఎర్రగుడి చైర్మన్‌గా గోపాల్ రెడ్డి, తిమ్మనాయునిపేట చైర్మన్‌గా డి.సుబ్బరాయుడు, హనుమంత గుండం చైర్మన్ గొల్ల మహాలక్ష్మి ఏకగ్రీవ ఎన్నికయ్యారు.

ఎన్నికల్లో అన్నింటా ఏకగ్రీవాలే

విశాలాంధ్ర - వెలుగోడు :మండలంలో శనివారం తెలుగు గంగ ,, కేసీ కెనాల్ లకు చెరువులకు జరిగిన సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో అన్నింటిని తెలుగుదేశం పార్టీకి చెందిన మద్దతు దారులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి తహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు ఎన్నికల అధికారుల నుంచి డిక్లరేషన్ ఫారాలను అందుకున్నారు. వారిలో వెలుగోడు రామసముద్రం చెరువు అధ్యక్షులుగా శ్రీ రెడ్డి శ్రీనివాసరెడ్డి , ఉపాధ్యక్షులుగా జూటూరు శ్రీనివాసులు , ఈదుల చెరువు అధ్యక్షులుగా తెలుగు శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా అబ్దుల్ ఖదీర్ , బోయ రేవుల గ్రామము వీర సముద్రం చెరువు అధ్యక్షులుగా సుద్దమళ్ళ రామకృష్ణ , ఉపాధ్యక్షులుగా సంగన బోయిన శ్రీనివాసులు, మోత్కూర్ గ్రామ చెవిటి మల్లాలమ్మ చెరువు అధ్యక్షులుగా బోయ పెద్దిరాజు ఉపాధ్యక్షులుగా పోతం విష్ణువర్ధన్ రెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్టు ఒకటవ డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షులుగా బిల్లా నాగ శేఖర్ , ఉపాధ్యక్షులుగా రోద్దా నాగరాజు , రెండవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్‌గా ఉదారు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పలుకూరు మహేంద్రనాథ రెడ్డి, మూడవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మద్దెల శివశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గద్వాల చిన్న సత్యాలు, నాలుగవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా ఎన్నం ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా కుళాయి స్వామి,ఐదో డిస్ట్రిబ్యూటరీ చైర్మన్‌గా నార్ల బ్రహ్మానందరెడ్డి ఉపాధ్యక్షులుగా చిన్న నారప్ప గారి రాంపుల్లయ్య ఆరవ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్‌గా పి వెంకట్రాంరెడ్డి ఉపాధ్యక్షులుగా గజ్జల వెంకటేశ్వర్లు, కేసీ కెనాల్ 11వ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్‌గా బన్నూరు రామలింగారెడ్డి ఉపాధ్యక్షులుగా మోగిలి శ్రీరాములు, 12వ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా గోకరాజు ఆదినారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు పల్లె రామకృష్ణారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులను అన్నారపు శేషి రెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర-గడివేముల:మండలంలోని సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గడివేముల మండలంలో 54 టీసీలు ఉండగా 54 టీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అయన తెలిపారు. అలాగే చిందుకూరు నీటి సంఘానికి అధ్యక్షులు పంట రామచంద్ర రెడ్డి ఉపాధ్యక్షులు రాచామళ్ళ శివశంకర్, కొర్రపోలూరు నీటి సంఘానికి అధ్యక్షులు శకునాల శివశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వేణు మాధవ, కోరటమద్ది నీటి సంఘం అధ్యక్షుడిగా బొమ్మనా యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పెద్ద అంకన్న, కరిమద్దెల నీటి సంఘం అధ్యక్షులుగా పసుల ఈశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులు అంబటి వెంకటరెడ్డి, దుర్వేసి కుందూ ఆయకట్టు అధ్యక్షులుగా అంగజాల శ్రీనివాసులు ఉపాధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అయన తెలిపారు. నీటి సంఘం ఎలక్షన్స్ లో ఎలాంటి ఘర్షణలు జరగకుండా గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగల శ్రీనివాసరెడ్డి, గడివేముల మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి,టీడీపీ నాయకులు రఫీక్,సుదర్శనరెడ్డి, పంట దిలీప్ కుమార్ రెడ్డి,అంగజాల కృష్ణ యాదవ్, దేశం నరేంద్ర రెడ్డి, కేబి మల్లికార్జున,పంట మద్దిలేటి రెడ్డి మండలంలోని టీడీపీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గౌరు చరితకు ప్రత్యేక ధన్యవాదాలు : ఎమ్మెల్యే గౌరు చరిత గౌరవ వెంకట్ రెడ్డి సహకారంతో నీటి సంఘం ఎన్నికలల్లో గడివేముల మండలంలో టీడీపీ అభ్యర్థులందరు ఏకగ్రీవంగా ఎన్నిక అవడంతో ఎన్నుకోబడ్డ అధ్యక్షులుఅందరు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర - ప్యాపిలి : మండలంలోని మూడు సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ భారతి, ఈఓఆర్డీ బాలకృష్ణుడు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు వైఎస్సార్ సీపీ నుంచి నామినేషన్లు దాఖలు కాలేదు. దీంతో మూడు సాగు నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు అధికార పార్టీ కి ఏకగ్రీవం అయ్యాయి. ఎనుగుమర్రి,ఊటకొండ, వెంగలంపల్లి అధ్యక్షులుగా కెంచే వెంకటేశ్వర్లు, కమతం పాపయ్య, మెట్టుపల్లి వెంకట రాముడు, ఉపాధ్యక్షులుగా మోపురి వెంకట రమణమ్మ, ఆనంద్, కళావతి ఎన్నికయ్యారు. పోలింగ్ కేంద్రాలను డోన్ డీఎస్పీ శ్రీనివాసులు పరిశీలించారు.

చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - బేతంచెర్ల : బేతంచెర్ల మండల పరిధిలోని గొర్లగుట్ట గ్రామంలో శనివారం సాగునీటి సంఘము ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి ఫజుల్ రహిమాన్ , తహశీల్దార్ ప్రకాష్ బాబు ,ఎన్నికల పర్యవేక్షణ అధికారి ఇరిగేషన్ డి ఈ మల్లికార్జునరెడ్డి తెలిపారు. సాగునీటి సంఘము చైర్మన్‌గా లింగాల పద్మనాభం, ఉప చైర్మన్ పెద్ది సావిత్రిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సభ్యులుగా ఆల నాగిరెడ్డి, బండికారి ఆదిలక్ష్మి, బోళ్లవరం సుబ్బలక్ష్మమ్మ, దాదాగళ్ళ రాజమ్మలు సభ్యులుగా ఎన్నికయినట్లు తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ డి.వెంకటేశ్వరరావు, ఎస్ ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో గట్టి బంధబస్తు నిర్వహించారు.

చైర్మన్‌గా శేగు వెంకట రమణయ్య

విశాలాంధ్ర - అవుకు : అవుకు తిమ్మరాజు చెరువు సాగు నీటి సంఘం చైర్మన్‌గా శేగు వెంకట రమణయ్య వైస్ చైర్మన్‌గా దూదేకుల ఫాతిమాబీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల వ్యాప్తంగా శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చైర్మన్గా ఎన్నికైన శేగు వెంకటరమణయ్యను, వైస్ చైర్మన్ ఫాతిమాబీనీ టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ ఘనంగా సన్మానించారు. చైర్మన్ వైస్ చైర్మన్ లు తమకు పదవులు అందించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

11 సాగునీటి సంఘాలు టీడీపీ వశం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల వ్యాప్తంగా ఉండే 11 సాగునీటి సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మండలంలోని అన్ని స్థానాల్లో టిడిపి ఏకగ్రీవంగా ఎన్నికయింది మండలంలోని ముత్యాలపాడు చెరువు అధ్యక్షులుగా ఇండ్ల గోపాల్ రెడ్డి, డి.వనిపెంట చెరువు అధ్యక్షులుగా గోపాల్, చింతలచెరువు అధ్యక్షుడిగా వెంకటరామిరెడ్డి ఎంపికయ్యారు.అలాగే తెలుగు గంగ పరిధిలో పెద్ద వంగలి సాగునీటి సంఘంకు సంజీవరెడ్డి, శెట్టివీడు శ్రీరామిరెడ్డి,చింతలచెరువుకు వెంకటసుబ్బమ్మ, ముత్యాల పాడు 43వ బ్లాకు సరస్వతమ్మ, 44వ బ్లాక్‌కు వెంకటే శ్వర్లు, పెద్ద బోధనం అధ్యక్షులుగా ఐటీడీపీ తాలూకా ఉపాధ్యక్షులు శజ్జరెడ్డిని,కేసి కెనాల్ సాగు నీటి సంఘం పరధిలో మల్లెవేములకు జమాల్ రెడ్డి,పెద్దబోధనంకు బయ్యప్పరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తాసిల్దార్ రవికుమార్ తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ రమేష్ రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు.

ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో శనివారం జరిగినటువంటి సాగునీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్ చేసినట్లు మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం చెరువు ప్రెసిడెంట్‌గా చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి, కోటపాడు డబ్లూయు ఏ 30 బ్లాక్ కు చిలకల రాం పుల్లయ్య, తెలుగు గంగ డబ్లూ యు ఏ 19 అధ్యక్షులుగా చెన్నా రెడ్డి గారి అశోక్ కుమార్ రెడ్డి, తెలుగు గంగ డబ్లూ యు ఏ 21 చెన్నా రెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి, గోవింద పల్లె డబ్ల్యూ యు ఏ 28 సంగిరెడ్డి నాగేశ్వరరెడ్డి శిరివెళ్ల యర్ర గుంట్లకు చెందిన కమతం లక్ష్మీరెడ్డి, బోయలకుంట్ల ఈడిగ గోవిందు, డబ్ల్యూ యు ఏ 23 సయ్యద్ ఖలీల్, శిరివెళ్ల నాగుల చెరువు సూర రామ,శిరివెళ్ల ఖాదర్బాదరా ప్రాంతంలోని తెలుగు గంగ నీటి సంఘం అధ్యక్షులుగా యామ గుర్రప్ప గారి సతీమణి గుండంపాడు రామనాగిరెడ్డి, ఎన్నికైనట్లు తెలిపారు.అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు సైతం టీడీపీ నాయకులు కార్యక ర్తలు రైతులు ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా విజయం సాధించిన ఆయా గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు పెద్ద ఎత్తున బోయలకుంట్ల గ్రామంలోని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ భార్గవ రామ్,భూమా జగత్ విఖ్యాత రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రశాంతంగా సాగునీటీ సంఘ ఎన్నికలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మండలం గోస్పాడు మండల పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి వెంకటరెడ్డి (డాడీ)28వ టీసీ నెంబర్‌గా గెలుపొందారు. ఈ సందర్భంగా నెహ్రూనగర్ గ్రామ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దారెడ్డి వెలుగొండా రెడ్డి, తాడి రమణారెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మా గ్రామానికి రెండు టీసీలను ఇచ్చినందుకు రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఫయాజ్, గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసిరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు తాడి రమణారెడ్డి,తాడి గాలిరెడ్డి, తాడి పోలిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు. అలాగే నంద్యాల గోస్పాడులకు చెందిన సాగునీటి సంఘంలో డిస్ట్రిబ్యూటర్లకు ఎంపికైన నాయకులు నంద్యాల టిడిపి కార్యాలయానికి చేరుకొని ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు.

వక్కిలేరు ఆయకట్టు అధ్యక్షురాలుగా నాగమ్మ ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలం కోట కందు

కూరు గ్రామంలో నీటి సంఘాల ఎన్నికలలో వక్కిలేరు ఆయకట్టు ప్రెసిడెంట్‌గా అర్ల నాగమ్మ, వైస్ ప్రెసిడెంట్‌గా రవీంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేసీ కెనాల్ 51 చైర్మన్ గా రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా హుస్సేన్ వలి అలాగే తెలుగు గంగ 41 ప్రెసిడెంట్‌గా శుద్ధపల్లె సమీరా, వైస్ ప్రెసిడెంట్‌గా గాజగూడూరు బిబి ఎన్నిక య్యారు. ఎన్నుకున్న సభ్యులందరికీ వారు ధన్యవా దాలు తెలియజేయడంతో పాటు తమకు ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకి, భార్గవ్ రామ్ కి, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సాగునీటి సంఘాల ఎన్నికలు జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో నాలుగు సాగు నీటి సంఘాల ఉండగా నాలుగు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారులు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, అగ్రికల్చర్ ఏవో కృష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్ర తెలిపారు. జూపాడు బంగ్లా కేసి కెనాల్ అధ్యక్షులుగా పరమేశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా కురువ చంద్రేస్,మండ్లం చెరువు అధ్యక్షులుగా ఎలుకూరిసురేష్ ఉపాధ్యక్షులుగాశ్రీనివాస్ రెడ్డి, పారుమంచాల కొత్తచెరువు అధ్యక్షులుగా ఉమామహేశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా చాకలి చిన్న రంగస్వామి, వీరాపురం చెరువు అధ్యక్షులుగా ఈదుల మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యక్షులుగా భాష్యం నాగేంద్ర గౌడ్, తంగడంచ చెరువు అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

డ్రైనేజీ వ్యవస్థను సమన్వయంతో నిర్వహించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక ఆయా విభాగాల అధికారులు డ్రైనేజీ వ్యవస్థను సమన్వయంతో నిర్వహించాలని, తద్వారా సంతృప్తికరమైన సత్ఫలితాలు పొందవచ్చని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం ఉల్చాల రహదారిలోని నాగేంద్ర నగర్, సిద్దార్థ, అపూర్వ హెూమ్స్, వై.జంక్షన్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు. ఆయా కాలనీల ప్రజలతో సమస్యల తెలుసుకుంటూ కలియతిరిగారు. పలు కాలనీల్లో మురుగు కాల్వలకు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థలో సమస్యలు ఏర్పడకుండా పారిశుద్ధ్య విభాగపు అధికారులు ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకోవాలని, అత్యవసర నిర్మాణాలను ఇంజనీరింగ్, పూడిక తీత పనులకు వీలులేని కాలువలపై ఆక్రమణల తొలగింపునకు పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకోవాలని ఆదేశించారు. వసతుల కల్పనకు అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తూ, జాప్యం లేకుండా అభివృద్ధి పనుల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, ఏఈ భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

6వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 6వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్ మనోహర్‌మాణిక్యం, రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మునెప్పలు కోరారు.శనివారం మెడికల్ కళాశాలలో ఉన్నటువంటి శానిటేషన్ సెక్యూరిటీ పెస్ట్ కంట్రోల్ కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎన్.మనోహర్ మాణిక్యం ,రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మునెప్ప ,ఏఐటీయూసీ నగర ఉప ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు, నగర ఉపాధ్యక్షులు పి.రామకృష్ణారెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మునెప్ప మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో, మెడికల్ కళాశాలలో, పీహెచ్ సి సెంటర్లో ఒప్పంద పద్ధతిన పనిచేస్తున్న శానిటేషన్,సెక్యూరిటీ, ఆరోగ్యశ్రీ ,ఔట్సోర్సింగ్ కార్మికుల కు కనీస వేతనాలు26 వేల రూపాయలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. కార్మికులకు చెల్లించే పిఎఫ్ డబ్బులను కార్మికులు వాటాను యజమాని వాటను కార్మికుల జీతాల్లోనే కోత కోస్తున్నారని అందువలన కార్మికులు ఎంతో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో చాలా హాస్పిటల్లో కార్మికులకు జీవోల ప్రకారం జీతాలు చెల్లించలేదని గట్టిగా యూనియన్ గా పోరాటం చేసిన చోటు మాత్రం కొంతవరకు జీతాలు పెంచారన్నారు. ఈనెల 19వ తేదీన విజయవాడలోని కామ్రేడ్ దాసరి భవన్‌లో జరుగు ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ 6వ రాష్ట్ర మహాసభల్లో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులను శానిటేషన్ సెక్యూరిటీ పెస్ట్ కంట్రోల్ ఔట్సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చాలని చర్చించి భోసత్ పోరాటాన్ని నిర్మించుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ కళాశాలలో పని చేస్తున్నటువంటి ఒప్పంద కార్మికులు పెద్దఎత్తున మహాసభకు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

7.వరోజు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఇంటింటికి విరాళాల సేకరణ భాగంలో బద్రీనాథ్ పోస్టల్‌కాలనీల్లో కామ్రేడ్ చంద్రప్పల్లారెడ్డి ,మేనల్లుడు రమణారెడ్డితో విరాళాలు సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ నగర కార్యవర్గ సభ్యులు కుమార్ సీపీఐ నాయకులు ,సత్యం,రాజేష్, శ్రీనివాసులు,ఆంజనేయులు,ఈరన్నతదితరులు పాల్గొన్నారు.

మాస్ కాపీ పాల్పడిన విద్యార్థులను 6 మంది డిబార్

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఉన్న సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో 6 మందిని డి బార్ చేసినట్టు రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఎన్ టి కే నాయక్ శనివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ డిగ్రీ కాలేజ్ ఒకరు, రావుస్ డిగ్రీ కాలేజ్ ఎమ్మిగనూరులో ఒకరు డిబరు, పిఎస్ సి అండ్ కె వి ఎస్ సి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ముగ్గురు డిబర్, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆలూరు ఒకరు డిబరు అయినట్లు వారు తెలిపారు. దరఖాస్తు సెమిస్టర్ వన్ 3156 గాను హాజరైన వారు 3039 సెమిస్టర్ త్రీ ,ఫైవ్ దరఖాస్తు 9766, గను 8874 హాజరైనట్టు వారు తెలిపారు. సెమిస్టర్ వన్ 96% సెమిస్టర్ త్రీ, ఫైవ్, 91% హాజరైనట్టు వారు తెలిపారు. ఎవరైనా మాస్ కప్పింగ్ పాల్పడితే అలాంటి వారి పైన కఠిన చర్యలు తప్పని వారు హెచ్చరించారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 35 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-పత్తికొండ: సత్వర కేసుల పరిష్కారమే లోక్ అదాలత్ ధ్యేయం అని జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. జడ్జి ఇరు వర్గాల కక్షిదారులను విచారించి 35 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. రాజీమార్గమే రాజమార్గం అన్నారు. 29 ఐపీసీ క్రిమినల్ కేసులు,4 సివిల్ కేసులు, భరణం కేసు -1, గృహ హింస కేసు -1 ఉన్నాయని తెలిపారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో 385 పెట్టీ కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేశ్, న్యాయవాదులు ఎల్లారెడ్డి, సురేష్ కుమార్,మైరాముడు, సత్యనారాయణ, మల్లికార్జున, నాగభూషణం రెడ్డి, నరసింహయ్య, దామోదర ఆచారి పాల్గొన్నారు.

31 వరకు పొడిగింపు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.కృష్ణమూర్తి ,ప్రధాన కార్యదర్శి బిఎస్. రవికాంత్ ప్రసాద్ ,శనివారం ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ ప్రాక్టీసింగ్ సర్టిఫికెట్ ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు వారు తెలియజేశారు. మెడికల్ ఇన్సూరెన్స్ న్యాయవాదు లకు ఈ నెల 31 తేదీ వరకు అప్లై చేసుకోవచ్చని వారు తెలియజేశారు. ఎవరైనా న్యాయవాదులు దరఖాస్తు చేసుకుంటే ఈ నెల 31వ తేదీ లోపల ప్రతి ఒక్క న్యాయవాది సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీసింగ్, మెడికల్ ఇన్సూరెన్స్ ఉపయోగించుకోవచ్చు అన్నారు.

ఆటోమొబైల్ రంగంతో యువతకు ఉపాధి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆటోమొబైల్ రంగంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్వశక్తితో యువతీ యువకులు ముందడుగు వేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగా లని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు ఆటోనగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన రాయలసీమ ఆటోమొబైల్ హెూల్ సేల్ షాపును టీడీపీ సీనియర్ నేత గౌరు వెంకటరెడ్డితో కలిసి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అట్టహాసంగా ప్రారంభించారు. ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు వ్యాపార రంగంలో మంచి అభివృద్ధి సాధిస్తారని టీజీ వెంకటేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువతి, యువకులు స్వయం ఉపాధి రంగాలపై ఆసక్తి చూపి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని కోరారు. తద్వారా దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారు అవుతారని చెప్పారు. యువత స్వయం ఉపాధి పథకాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి ఆకాంక్షించారు. ఆటోమొబైల్ పారిశ్రామిక రంగంలో నిరుద్యోగులు, విద్యావంతులకు ఉపాధి, అభివృద్ధి అవకాశాలు ఉన్నాయన్నారు. నూతన పరిజ్ఞానంతో రోజురోజుకు ఆటోమొబైల్ రంగం కొత్త పుంతలు తొక్కుతోందని వీటికి అనుగుణంగా ఆటోమొబైల్ రంగ కార్మికులు వ్యాపారస్తులు, నడుచుకోవాలన్నారు. ఆటోమొబైల్ రంగం నిరుద్యోగులు ,కార్మికులను ఆర్థికంగా అభివృద్ధి దశకు చేరుస్తోందని ఏపీఎస్పీ అడిషనల్ కమాండెంట్ మహబూబ్ బాషా అన్నారు. రాయలసీమ ఆటోమొబైల్స్ షాప్ ప్రారంభం సందర్భంగా మద్రాస్ ఆటో స్పేర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచ్ మేనేజర్ రవికుమార్, జై స్పేర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ భరత్, రాణి స్పేర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి నరేష్ కుమార్, గల్ఫ్ ఆయిల్ ప్రతినిధి మధుసూదన్, సర్వో ఆయిల్ ప్రతినిధి వంశీ కుమార్, అమరన్ ఆయిల్స్ ప్రతినిధి సుగుణాకర్ తదితరులను రాయలసీమ ఆటోమొబైల్స్ అధినేత అబ్దుల్ సత్తార్ తో కలిసి టీజీ వెంకటేష్ , గౌరు వెంకట్ రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ మెకానిక్ లు ,వివిధ స్పేర్ పార్ట్స్ కంపెనీల ప్రతినిధులు , ఆయిల్ కంపెనీల డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

కలెక్టరేట్ ఎదుట బాధితుల ఆందోళన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : దొంగ పాసు పుస్తకాలు.. నకిలీ స్టాంపులు తయారు చేసి పలు ప్రాంతాల్లో భూకబ్జాలకు పాల్పడుతున్న వారి నుండి తమ ఆస్తులకు రక్షణ కల్పించాలని బాధితులు బోయ రాముడు, ఈశ్వరయ్యలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం స్థానిక కలెక్టరేట్ గాంధీ విగ్రహం ఎదుట బాధితులు రాజు, నాగరాజు, రాజు, ఎల్లా నాగరాజు, రమాదేవి, రామేశ్వరి, హేమలత లతో కలిసి ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ కల్లూరు మండల పరిధిలోని దిన్నదేవరపాడు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 255లో తమ పూర్వీకుల ద్వారా ఐదు ఎకరాల భూమి తమకు సంక్రమించిందన్నారు. అందుకు సంబంధించిన దస్తావేజులు, పాసు పుస్తకాలు సైతం తమ పేరుపైనే ఉన్నాయన్నారు. 20 ఏళ్ల క్రితం తాము ఎకరా పొలం విక్రయించడం జరిగిందన్నారు. 2020లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర డెవలపర్స్ వారికి మూడు ఎకరాల పొలంని విక్ర యించి నట్లు చెప్పారు. నాలుగు ఎకరాలు పోగా మిగిలిన ఒక ఎకరంలో పంట సాగుచేసుకొని జీవనాన్ని కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు.తమకు చెందిన పొలాన్ని సుదర్శన్, జయన్న ఆచారి, ఎల్లమ్మ, సుంకు లమ్మ, మహేశ్వరి, నాయుడు, మద్దిలేటి, లాడెన్ మరికొందరు దొంగ దస్తావేజులు, పాస్ పుస్త కాలు, ఆస్తి సర్వేకు సంబంధించిన రెవెన్యూ స్టాంపులను తయారుచేసి ఫోర్జరీతో విక్రయానికి తెగబడ్డా రని వారు ఆరోపించారు. అయితే తమకు తెలిసిన వారు సమాచారం అందించడంతో అప్పట్లో వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న దొంగ స్టాంపులు, పాస్ పుస్త కాలతో సహా పోలీసులకు అప్పగించామన్నారు. అప్పట్లో వారిపై తాలూకా పోలీసులు కేసులు కూడా నమోదు చేశా రన్నారు. ఇలాంటి సంఘటనలు తాము చేయమని, మీ పొలం వద్దకు రామని నమ్మబలికారు అన్నారు. అప్పటి తాలూకా సీఐ శ్రీరాములు బదిలీపై వెళ్లడంతో తిరిగి వారి దందా మొదలు పెట్టారని ఆరోపించారు. ఇంతటితో ఆగక పోగా తమను భయభ్రాంతులకు గురి చేస్తూ కవింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. సుదర్శన్, జయన్న ఆచారిలపై పోలీస్ స్టేషన్లో కేసులు కూడా నమోదు అయినట్లు పేర్కొన్నారు. అలాంటి వారి నుండి తమ భూమిని విడిపించి రక్షణ కల్పించాలని బాధితులు సంబంధిత అధికారులను వేడుకున్నారు.

ఏకగ్రీవంగా సాగునీటి సంఘం ఎన్నికలు

మూడు టీసీల్లో సీపీఐ ఏకగ్రీవం

ఒప్పందంతో సజావుగా ఎన్నికలు...

సీపీఐ వైస్ చైర్మన్‌గా మహేశ్వరి..

గెలుపొందిన సభ్యులకు అభినందన : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-ఆస్పరి : మండలంలోని మూడు నీటి పారుదల చెరువుల సాగు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుల, సభ్యుల ఎన్నికలలో భాగంగా పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎంపికయ్యారని ఎన్నికల అధికారి తహశీల్దార్ శివ శంకర్ నాయక్ శనివారం తెలిపారు. వెంగళాయ దొడ్డి చెరువు ఆయకట్టు సాగునీటి సంఘం అధ్యక్షురాలిగా బసవరాజు, ఉపాధ్యక్షునిగా మహేశ్వరి, చిన్నహెూతూరు చెరువు ఆయకట్టు సాగునీటి సంఘం అధ్యక్షునిగా కొంకా నాగేశ్వరావు, ఉపాధ్యక్షునిగా ముసానాహల్లి ఈశ్వరప్ప, ముత్తుకూరు చెరువు ఆయకట్టు సాగునీటి సంఘం అధ్యక్షునిగా గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా కురువ హనుమంతు వీరితోపాటు టీసీ సభ్యులను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి డిక్లరేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు ఆయా పోలింగ్ స్టేషన్లలో అందజేశారు. ఎన్నికల సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ మస్తాన్ వలి, ఎస్సై నరసింహులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. డిప్యూటీ తాసిల్దార్ రామేశ్వర రెడ్డి, ఎన్నికల అధికారులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హనుమంతప్ప, ఏవో నరేంద్ర కుమా ర్,మైనర్ ఇరిగేషన్ ఏఈ మల్లికార్జున,కూటమి నేతలు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. మండల పరిధిలోనే వెంగళాయదొడ్డి చెరువు ఆయకట్టు సాగునీటి సంఘంకు జరిగిన ఎన్నికల్లో మూడు టీసీలలో సిపిఐ అభ్యర్థులు కె మహేశ్వరి, బిజి అనిల్ కుమార్, కుక్కల పెద్ద వీరబద్రిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో వైస్ చైర్మన్‌గా కే.మహేశ్వరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, చైర్మన్ వైస్ చైర్మన్, టిసి సభ్యులనులను శాలువా పూలమాలలతో సత్కరించి అభినందించారు. అనంతరం బి.గిడ్డయ్య మాట్లాడుతూ సిపిఐ, టిడిపి ఒప్పందంతో సాగునీటి సంఘం ఎన్నికలు సజావుగా జరిగినట్లు తెలిపారు. ముందుగా అనుకున్న ఒప్పందం మేరకు టిడిపి బలపరిచిన చైర్మన్ అభ్యర్థి బసవరాజుకు సంవత్సరం ఆరు నెలలు, సిపిఐ బలపరిచిన బి.జి అనిల్ కుమార్ కు మూడు సంవత్సరాల ఆరు నెలలు అగ్రిమెంటు ద్వారా ఒప్పందం చేసుకొని ఎన్నికలకు వెళ్లడం జరిగిందన్నారు. మొదటగా టిడిపి చైర్మన్, తర్వాత సిపిఐ చైర్మన్ బి.జి అనిల్ కుమార్ కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, శాఖ కార్యదర్శి బి.జి వీరేష్, శ్రీనివాసులు, సుంకన్న, వెంకటేష్ మాజీ ఎంపీటీసీ రవీంద్ర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో రైతు సమస్యలు పరిష్కరిస్తా..

విశాలాంధ్ర-హెూళగుంద : హెూలగుంద ఎల్ఎల్‌సి సాగునీటి సంఘం 4 అధ్యక్షుడిగా మిక్కిలినేని వెంకట శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా జండే రామచంద్ర శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రామాంజనేయ తెలిపారు. 12 మంది టిసి సభ్యులు నామినేషన్ వేసి అందరూ ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. 12 మంది టీసీ సభ్యులు ఎన్నికల్లో సాగునీటి సంఘం 4 అధ్యక్షుడిగా మిక్కిలినేని వెంకట శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా దొండే రామచం ద్రును ఎన్నుకున్నారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడికి ఎన్నికల అధికారి ఎన్నికల పత్రాన్ని అందించగా టిడిపి నాయకులు రాజా పంపన గౌడ, కాడ సిద్దప్ప, మురళి, తోక వెంకటేష్, వేణు, డీఎస్ భాష, అబ్దుల్ సుభాన్, మోయిన్, మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, విజయ్, కిరణ్, శీను బియ్యం తన్వి ర్ ఈ గోవింద్ గౌడ్, పంపపతి, ఎర్రి స్వామి, వెంకటేష్, జే బసవ,, నాగప్ప, మాజీ టిడిపి మండల కన్వీనర్ వీరన్న గౌడ అధ్యక్ష ఉపాధ్యక్షులను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సాగునీటి సంఘం 3 అధ్యక్షుడిగా బి ఉస్మాన్, ఉపాధ్యక్షులుగా సిద్ధిక్ సాబ్ ఏకగ్రీవంగ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఈశ్వర్ తెలిపారు. అలాగే గజ్జహల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా కురువ పెద్ద మర్రి స్వామి ఉపాధ్యక్షులుగ హెచ్ పంపా రెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆనంద్ అన్నారు. ఎన్నికైన సాగు నీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు ఎన్నికల అధికారులు ఎన్నికల పత్రాలను అందించారు.

సజావుగా ఎన్నికలు ఏకగ్రీవం : గోనెగండ్ల - మండలంలోని 8 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. ఎంపీడీఓ మణి మంజరి,తహశీల్దార్ కుమార్ స్వామి, ఈఓఆర్డీ అనంతశేన జీడీపీ ఏఇ మహమ్మద్ అలీ,సీఐ గంగాధర్,ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు టీడీపీ సభ్యులకు ఏకగ్రీవంగా అయ్యాయి. దీంతో మూడు ఎల్ ఎల్ ఎల్ సీ కింద సాగు నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు అధికార పార్టీ కి ఏకగ్రీవం అయ్యాయి. జీడీపీ క్రింద 5సాగునీటి సంఘంలా అధ్యక్షులు టీడీపీ వాళ్లకే దగ్గయ్య, టీడీపీ నాయకులకు,అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, గా ఎన్నికయ్యారు. పోలింగ్ కేంద్రాలను ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర పరిశీలించారు. అనంతరం గోనెగండ్ల లో ఎల్ ఎల్ సీ కింద 86కాలువ కు సాగునీటి సంఘం అధ్యక్షులుగా అచ్చుకట్ల బావిగడ్డ ఉసేన్ సాబ్, ఉపాధ్యక్షులు గా గోల్ల మల్లేష్,పీడీ కాలువకు అధ్యక్షులు కల్లపారి రంగముని, ఎంఎల్ ఎస్ పీ కాలువ అధ్యక్షులు కురవ శ్రీనివాసులు, జీడీపీ కాలువ నరసప్ప గౌడ్, నెరుడుప్పుల కాలువకు అధ్యక్షులుగా పుట్టి పాశం బడేసా,కున్నారు కాలువ కు అధ్యక్షులు కుమ్మరి క్రిష్ణమూర్తి,లింగదిన్నె కాలువ కు అధ్యక్షులు రంగన్న,పిల్లిగుండ్ల కాలువకు అధ్యక్షులుగా కౌలుట్లయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు గా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

ఉపాధ్యక్షులుగా టీడీపీ నేతలు ఎన్నిక

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండలంలోని నాలుగు సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగితే నాలుగు సాగునీటి సంఘాల అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా టిడిపి పార్టీకి చెందినవారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సి బెలగల్ సాగునీటి సంఘం అధ్యక్షుడుగా చింతమాను పల్లి గ్రామానికి చెందిన కె ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షుడుగా బి రంగన్న ఎన్నికయ్యారు. బ్రాహ్మణదొడ్డి సాగు నీటి సంఘం అధ్యక్షుడిగా వడ్డే పెద్ద లక్ష్మన్న ఉపాధ్యక్షుడిగా నాగరాజు ఎన్నికయ్యారు. కొండాపురం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పోలకల్ చిన్న తిమ్మప్ప ఉపాధ్యక్షుడిగా కొండాపురం శంకర మాణిక్య రెడ్డి ఎన్నికయ్యారు. పోలకల్ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా చిన్న రంగన్న ఉపాధ్యక్షుడిగా గుండ్లకొండ గోవిందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయా సంఘాల ఎన్నికల అధికారులు ప్రకటించి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులకు డిక్లరేషన్ పత్రాలను అందజేశారు.

టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవం

విశాలాంధ్ర-గూడూరు: సాగునీటి వినియోగదారుల సంఘాల్లో టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. శనివారం మండల వ్యాప్తంగా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాగునటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. నియోజకవర్గ టీడీపీ నాయకులు డి.విష్ణువర్ధన్ వర్గీయులు పోటిలో నిలచగా అన్ని స్థానాలు ఏకగ్రీవంగా గెలుపొందారు. టిడిపి మద్దతుదారులు టీసీ, చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎన్నికల్లో గెలుపొందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. సాగునీటి వినియోగదారుల కమిటీ 50 కాల్వకు చైర్మన్ గుడిపాడు మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ గుడిపాడు లక్ష్మీదేవి, 44 కు సింగనిగేరి బోయ నాయుడు, వైస్ చైర్మన్ మారందొడ్డి మునెప్ప, కే.నాగలాపురం చెరువుకు జనార్దన్ రెడ్డి, తిమ్మాపురం చెరువుకు మునగాల రామచంద్రుడు, మైనర్ ఇరిగేషన్ కాల్వకు కురువ హనుమన్న ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర - తుగ్గలి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఇందులో జొన్నగిరి సాగునీటి సంఘం అధ్యక్షునిగా గుంతా రంగస్వామి, పగిడిరాయి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా విష్ణువర్ధన్ రెడ్డి, చెన్నంపల్లి సాగునీటి సంఘం అధ్యక్షునిగా గోపాల్ రెడ్డి, బొందిమడుగుల సాగునీటి సంఘం అధ్యక్షునిగా దూదికొండ రామాంజనే యులును ఎన్నుకున్నట్లుగా అధికారులు ప్రకటించారు.

ఆలూరు బ్రాంచ్ కెనాల్ సాగునీటి ఎన్నిక ప్రశాంతం

విశాలాంధ్ర-చిప్పగిరి : ఆలూరు బ్రాంచ్ కెనాల్ పరిధిలోని ఆరు డిస్ట్రిబ్యూటర్లకు సంబంధించి సాగునీటి ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఆరు సాగునీటి సంఘం అధ్యక్షులుగాను 72 టిసి సభ్యులు ఏకగ్రీవమయ్యారు. వీరిలో సభ్యులందరూ టీడీపీ మద్దతుదారులే కావడంతో అన్ని నీటి సంఘల అధ్యక్షుల పదవులను అధికార కూటమి రైతులు కైవసం చేసుకున్నారు. చిప్ప గిరి,హాలహార్వి,ఆలూరు మండలాల పరిధిలో చిప్పగిరి సాగునీటి సంఘం అధ్య క్షుడుగా చెరుకూరు ధనుంజయ, రామదుర్గం బెల్లంకొండ రామచంద్ర, దేగల హాల్ మీసాల రామాంజనేయులు, హత్తి బెళగల్ నగర డోన కిష్టప్ప, అర్థగేర హరినాథ్ రెడ్డి, చింతకుంట పంపాపతి సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు.ఈ ఆరుగురిలో ఒకరిని ఈనెల 17వ తేదీన ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకుంటారు. ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వీరభద్ర గౌడ్, జడ్పీటీసి రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు, టిడిపి నాయకులు చిప్పగిరి రజిని, అధికారులు సిబ్బంది, పోలీసులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా ఎన్నికలు..

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. డిస్ట్రిబ్యూటర్లకు జరిగిన ఎన్నికలు ఏకపక్షంగా ముగిశాయి. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సిఐ అశోక్ కుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. వైఎస్ ఆర్సిపి ఎన్నికలకు దూరంగా ఉండటంతో హడావిడి లేకుండా ప్రశాంతంగా ఏక పక్షంగా ముగిశాయి. రౌడూరు సాగునీటి సంఘం అధ్యక్షుడుగా పంపన్న గౌడ్, బదినే హాల్ అధ్యక్షులుగా టిప్పు సుల్తాన్, కౌతాళం- 1,2 అధ్యక్షులుగా రఘురాం, చిన్న సిద్ధయ్య, హాల్వి అధ్యక్షులుగా భీమన్న, కుంభల నూరు అధ్యక్ష లుగా మహేష్, సులేకేరి అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ చివరి ఆయకట్టు ప్రతి ఎకరాకు సాగునీరు అందిం చడం లక్ష్యంగా తమ వంతుగా కృషి చేస్తామన్నారు.

పట్టు నిలుపుకున్న నరవ రమాకాంతరెడ్డి

-కంబళదిన్నెలో వర్గపోరుతో ఓటింగ్

-ఎన్నికలకు వైసీపీ దూరం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : సాగునీటి సంఘాల ఎన్నికలు పెద్దకడబూరు మండలంలో శనివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని పెద్దకడబూరు - 1 (20), పెద్దకడబూరు - 2 (21), చిన్నతుంబళం - 23, హెచ్ మురవణి - 26 సాగునీటి సంఘాలలో టీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కంబళదిన్నె - 22లో టీడీపీలో వర్గపోరతో 12 టీసీలకు బోయ నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ ఈరప్ప నాయుడి వర్గీయులు బరిలో నిలిచారు. ఇందులో నాగేంద్ర వర్గీయులు ఏడుగురు, ఈరప్ప నాయుడు వర్గీయులు ఐదుగురు విజయం సాధించారు. హెచ్ మురవణి - 26లో 4వ నెంబర్ కు నరవ రమాకాంతరెడ్డి వర్గీయుడు సత్యగౌడ్, తిక్కారెడ్డి వర్గీయుడు రంగన్న మధ్య పోటీ నెలకొంది. ఓటింగ్ లో సత్యగౌడ్ 7 ఓట్లతో విజయం సాధించారు. సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలను వైసీపీ బహిష్కరించడంతో టీడీపీ సానుభూతిపరుల విజయం నల్లేరుపై నడకలా మారింది. సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో మండలంలో మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి సహకారంతో టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి పట్టు సాధించారు. అన్ని సాగునీటి సంఘాలలో అధ్యక్ష ఉపాధ్యక్షులుగా నరవ అనుచరులే ఎన్నికయ్యారు. పెద్దకడబూరు - 1 (20) లో బసవాసి కింద ఉన్న 6 టీసీ ఎన్నికలపై బసవాసి వైసీపీ నేత బసిరెడ్డి, టీడీపీ నేత అయ్యాలప్ప మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఒకానొక క్రమంలో వాగ్వివాదం మధ్య తోపులాట జరిగింది. టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి కలుగజేసుకొని రాజీ చేసే ప్రయత్నం చేశారు. అయ్యలప్పను ఎన్నికల కేంద్రం నుండి బయటకు పంపారు. అలాగే సాగునీటి సంఘాల అన్ని అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెద్దకడబూరు - 1 (20) అధ్యక్షులుగా నరవ రమాకాంతరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోటేకల్ ఆదెప్ప, పెద్దకడబూరు-2 (21) అధ్యక్షులుగా కల్లుకుంట అల్లింగప్ప, ఉపాధ్యక్షులుగా బొగ్గుల క్రాంతి కుమార్, కంబళదిన్నె -23కు అధ్యక్షులుగా కురువ గజ్జెళ్ల చిన్న నాగన్న, ఉపాధ్యక్షులుగా సారాయి చిన్న వీరేష్, చిన్నతుంబళం - 23కు అధ్యక్షులుగా చాకలి నారాయణ, ఉపాధ్యక్షులుగా బోయ చంద్ర, హెచ్ మురవణి - 26కు అధ్యక్షులుగా సత్యగౌడ్, ఉపాధ్యక్షులుగా బోయ యంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో సాగునీటి ఎన్నికల్లో టీడీపీ పూర్తిస్థాయిలో పట్టు నిలుపుకొంది. మండలంలో టీడీపీ నేత రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సీఐ మంజునాథ్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే సాగునీటి సంఘాల ఎన్నికల అధికారులుగా తహసీల్దార్ శ్రీనాథ్, ఎంపీడీఓ జయరాముడు, ఏఈలు సాయికుమార్, చిన్నరాజప్ప, రాజశేఖర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, టీడీపీ నాయకులు మల్లికార్జున, మీ సేవ ఆంజనేయులు, తలారి అంజీ, బొగ్గుల తిక్కన్న, బొగ్గుల నరసన్న, ఆశన్న, విజయ్ కుమార్, చిన్నతుంబళం వీరేష్ గౌడ్, సిద్దప్ప గౌడ్, చంద్రశేఖర్, శివ, హనుమంతు, నరశింహులు, మీ సేవ నరసప్ప, కల్లుకుంట దాసప్పరెడ్డి, తాయన్న, సర్దార్ బాషా, కంబళదిన్నె నాగేంద్ర, జాలవాడి ముక్కన్న, హెచ్ మురవణి జనార్దన్, రామలింగ, కంబదహాల్ మునెప్ప, మర్ధకల్, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన అధికారులు

విశాలాంధ్ర - కృష్ణగిరి : రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాలఎన్నికలు నిబంధన ప్రకారంగా జరపాలని ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు.అయితే క్రిష్ణగిరి మండలం స్తోత్రం ఎర్రగుడిలో సాగునీటి ఎన్నికలు ఎన్నికల అధికారి శంకర్ నిబంధనలకు విరుద్ధంగా తూతూ మంత్రంగా ఎన్నికలు నిర్వహించి కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేశారు. జిడిపి కాలువ కింద ఉన్న 12 సాగునీటి సంఘాలకు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరగవలసి ఉండగా మధ్యాహ్ననికే ఏకిగ్రమైన చైర్మన్ కు మౌలాలికి వైస్ చైర్మనకు డిక్లరేషన్ ఇచ్చి ఎన్నికల సిబ్బంది ఎన్నికల కేంద్రాలను మూసేసి వెళ్లిపోయారు. తొగర్చేడు గ్రామంలో జరిగిన జిడిపి సాగునీటి ఎన్నికల్లో కూడా ఎన్నికల అధికారి ఎం రాజు 3గంటలకు ముగించుకొని చైర్మన్ భాస్కర్‌కు వైస్ చైర్మన్ కు డిక్లరేషన్ అందించి ఎన్నికల సిబ్బంది తాళాలేసి వెళ్లిపోయి సాగునీటి ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంగిం చారు.ఒక ఉద్యోగ బాధ్యతలలో ఉండి అన్ని నిబంధనలు తెలిసి కూడా నిబం ధనలు ఉల్లంఘించడం ఎన్నికల ఉన్నతాధికారులను తప్పుదావ పట్టించడమే.

అధికార పార్టీకే పట్టం

మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు అధికార పార్టీ వ్యక్తులకు ఏకిగ్రీవమైనట్లు టిడిపి జిల్లా కార్యనిర్వాహక సభ్యులు నబిసాహెబ్, మండల అధ్యక్షులు శ్రీరాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కంబాలపాడు చెరువుకు కేఈ రమాదేవి, పెనుమాడ చెరువుకు కృష్ణమూర్తి, బోయినాల చెరువుకు గంట్లలక్ష్మన్న, కురుమగిరి చెరువుకు బిల్లా వెంకటేశ్వర్లు, చుంచుఎర్రగుడి హంద్రీనీవాకు నడిపి మద్దయ్య, లక్కసాగరం హంద్రీనీవాకు వడ్డె సుధాకర్, పోతుగల్లు జిడిపికి సోమలింగడు, మన్నెకుంట జిడిపికి చిన్న మద్దయ్య, ఎస్ ఎర్రగుడి జిడిపికి మౌలాలి, తొగర్చేడు జిడిపికి నడిపి భాస్కర్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండలంలో సాగునీటి ఏకగ్రీవం కావడంతో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, డిసెంబర్ 2024

18న రైతు మేళా

- హాజరుకానున్న మంత్రులు
- ఆర్ఎఆర్ఎస్ ఎడిఆర్ డా.ఎం.జాన్సన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రైతులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి వివిధ పంటలకు వచ్చే సమస్యల పరిష్కానికి చర్యలు ఎలా తీసుకోవాలి, ఆధునిక సాంకేతికతతో అధిక దిగుబడులు ఎలా సాధించుకోవాలనే అంశాలపై చర్చించేందుకు, రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 18న నంద్యాల జిల్లా కేంద్రంలో కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన సంస్థ సహ సంచాలకులు డా.ఎం.జాన్సన్ తెలిపారు. శనివారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సమావేశ భవనం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కిసాన్ మేళా లో కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల నుండి 2 వేల మంది రైతులతో పాటు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన స్థానం 1906 ఏర్పాటయినప్పటి నుండి నేటివరకు అనేక ప్రగతిని సాధించిందన్నారు. రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులను తెలపడంతో పాటు అనేక రకాల వరి, ప్రొద్దుతిరుగుడు, పొగాకు, మినుము, కంది, కొర్ర వంటి మంచి వంగడాలను రైతులకు అందజేయడం జరిగిందన్నారు. కిసాన్ మేళాలో రైతు సంబందించిన వ్యవసాయ ప్రదర్శనలు, ఆధునిక పనిము ట్లు, డ్రోన్‌లు, స్థానిక పనిముట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మేళలో బ్యాంకర్లు కూడా పాల్గొంటున్నారని, క్రాఫ్ లోన్ లు రైతులకు ఇచ్చేలా ఈమేళలో బ్యాంకర్లను ప్రోత్సహి స్తామన్నారు. 18న జరిగే కిసాన్ మేళాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇంచార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డిలతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొంటరాన్నారు. విలేకరుల సమావేశంలో కిసాన్ మేళా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా చైర్మన్ డా.ఎ.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కరాటే అమ్మాయిలకు చాలా అవసరం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూల్ నగరంలోని కింగ్ మార్కెట్ వద్ద ఉన్న మున్సిపల్ హైస్కూల్ పార్కులో శనివారం ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి ఉషు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల కు షీల్డ్ లు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం నేపథ్యంలో మహిళలపై అత్యాచార సంఘటనలు అధికంగా జరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు ఆత్మ రక్షణ కోసం వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడం కోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఎంతో అవసరం అని చెప్పారు. ఈ నేపథ్యంలోనే బాలికలకు సంబంధించి కరాటేలు శిక్షణను ప్రోత్సహించేందుకు తాను ముందుకు వస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు గంజాయి లాంటి మత్తు మాదకద్రవ్యాల వినియోగానికి ప్రభావితం అవుతున్నారని ,ఈ నేపథ్యంలోనే వారు బాలికలపై అత్యాచార ఘటనలు వంటి సంఘటన పాల్పడుతున్నారని చెప్పారు. కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం వల్ల బాలికలు తమను తాను రక్షించుకోవడంతో పాటు ప్రమాదంలో ఉన్నవారిని సైతం రక్షించే అవకాశం ఉందని చెప్పారు.కరాటేలో శిక్షణ పొందడం వల్ల ధ్యానం, యోగ, ప్రాణాయామం వంటి అంశాల్లో ప్రభావితమై సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించేందుకుముందుకు రావాలని చెప్పారు. తాను వైద్యుడిగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం క్రీడల్లో ప్రోత్సహిస్తున్నానని వివరించారు.నగరంలో దశాబ్దాలుగా చిన్నారులకు కరాటేలో శిక్షణ ఇస్తున్న కరాటే శిక్షకుడు టి.శ్రీనివాసులును ఆయన అభినందించారు. కర్నూల్ నగరంలో క్రీడల అభివృద్ధికి నిరంతరం తన వంతు సహకారం అందజేస్తానని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ వెల్లడించారు. ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు , క్రీడాకారుల తల్లిదండ్రులు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

22న సపోజ్ గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ నెల 22వ తేదీన సపోజ్ గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోస్టర్‌ను టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆవిష్కరించారు. నంద్యాల పట్టణం నందమూరినగర్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ జిప్సీ మినిస్ట్రీస్ వారి నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ లు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు టిడిపి ఇన్చార్జి తాటికొండ బుగ్గ రాముడు, తాటికొండ మహేష్, పాస్టర్లు పాల్గొన్నారు. అదే రోజున 500 మంది పేద మహిళలకు చీరలను, వందమంది పాస్టర్లకు దుస్తులను పంపిణీ చేయునునట్లు తాటికొండ బుగ్గ రాముడు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద దిడ్డి కాలనీ నుండి కొంతమయ్య గుడి వరకు సిసి రోడ్డు పనులను సర్పంచ్ చెలువాది రంగమ్మ శనివారం ప్రారంభించారు. సర్పంచ్ రంగమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను పరిష్కరించామని అన్నారు. అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేపడుతున్నామని సీసీ రోడ్డు నిర్మించడం పట్ల ప్రజలకు, కాలనీవాసులకు ఎంతో అనుకూలమవుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, వార్డు మెంబర్ చిన్న మల్లయ్య, గ్రామ పెద్దలు పంపాపతి, వీరేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర - బళ్ళారి చౌరస్తా : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శనివారం బళ్లారి రోడ్ లోని విద్యుత్ భవన్ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయం నందు పర్యవేక్షణ ఇంజనీర్ ఎం.ఉమాపతి ఆధ్వర్యంలో కర్నూలు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. శేషాద్రి, ఇతర ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ భవన్ పర్యవేక్షణ ఇంజనీర్ ఎం. ఉమాపతి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. శేషాద్రిలు మాట్లాడుతూ నేటి విద్యుత్ పొదుపు భావితరాలకు వెలుగు నిస్తుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో రోజుకు సగటున విద్యుత్ వాడకం 11.596 మిలియన్ యూనిట్లని, గత సంవత్సరం ఇదే రోజుతో పోలిస్తే 3 మిలియన్ యూనిట్ల వాడకం అధికంగా ఉందన్నారు. ఇందులో 7 నుంచి 8 శాతం యూనిట్లో వివిధ కారణాలతో వృధా అవుతుందని వివరించారు. అవగాహన లేమి, ఏమరపాటు ఫలితంగా అధికమవుతున్న విద్యుత్ వాడకముతో కరెంటు బిల్లులపై ప్రభావము చూపుతున్నట్లు తెలిపారు.తక్షణ ఉపశమనం కోసం విద్యుత్ ను పొదుపుగా వాడటం ఏకైక మార్గమన్నారు. విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరము డిసెంబర్ 14 నుంచి 20 తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నాయని వివరించారు.

మిరపకాయల గరిష్ట ధర రూ.15,809 వేలు

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూల్ : వ్యవసాయ మార్కెట్‌కు శనివారం వివిధ పంటల ఉత్పత్తులు వచ్చాయి ఎండుమిర్చి రైతులు 135 మంది వచ్చారు 231 క్వింటాళ్ల ఎండుమిరపకాయలు వచ్చాయి క్వింటా 699 మధ్య ధర 11899 గరిష్ట ధర రూ.15809 పలికింది వేరుశనగ గరిష్ట ధర రూ.67 29 ఆముదాలు గరిష్టతర 56 16 మొక్కజొన్నలు రూ 22 99 కందులు రూ 95 59 ఉల్లిగడ్డలు 36 09 కుర్రాళ్ళు 25 12 సజ్జలు 21 52 వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.

ఘనంగా దత్త జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్ : పట్టణంలో వెలిసిన శ్రీ సాయిబాబా ఆలయంలో కమిటీ అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో దత్తజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారికి ఉదయం 6 గంటలకు కాకడ హారతి, 7:30 గంటలకు సాయి నాధునికి నవ వీధ అభిషేకాలు పుష్పార్చన శాస్త్రోతకంగా నిర్వహించారు. 8:30 గంటలకు సాయి సత్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు సూర్యనారాయణ, శ్రీరామచంద్రమూర్తి, కమిటీ మెంబర్లు గంజి రాజశేఖర్,దినకర్,బచ్చో విజయ్, రామసుబ్బయ్య, జక్కా మురళి భక్తాదులు పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అవుకు : పట్టణంలోని సాయిబాబా మందిరంలో దత్త జయంతి వేడుకలు శనివారం షిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అవుకు మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, వైసీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు దత్త జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాలలో భాగంగా కాశిరెడ్డి నాయనకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై సాయిబాబా చిత్రపటాన్ని ఉంచి భాజ భజంత్రీలు కోలాటాల మధ్య పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. సాయంకాలము 6 గంటలకు సంధ్య హారతి,6.45 నిమిషాలకు పల్లకి సేవ, ఎనిమిది గంటలకు శేజ హారతిని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయం వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

మూజువాని పద్ధతిలో డబ్ల్యూయూఏ ఎన్నిక

విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్ : మండల పరిధిలోని కురుకుంద, వడ్ల రామాపురం, ఇందిరేశ్వరం, అమలాపురం గ్రామాల్లో 72 టీసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇందులో విఆర్ఎస్పీ పరిధిలో నాలుగు చెరువులకు ఒకదానికి 12 టీసీలకు ఎన్నికలు జరిగాయి. ఆయా టీసీలకు ఎన్నికైన సభ్యులు తరువాత వారు ఆయా సాగునీటి సంఘాల అధ్యక్ష,ఉపాధ్యక్షులను ముజువాని పద్ధతిలోఎన్నుకున్నారు. కురుకుంద గ్రామానికి అధ్యక్షునిగా మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యక్షునిగా పఠాన్ యూసుఫ్, వడ్ల రామపురం గ్రామానికి అధ్యక్షునిగా వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా లింగస్వామి, వడ్డరాపురం గ్రామానికి అధ్యక్షునిగా సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షునిగా శ్రీనివాసులు, కురుకుంద గ్రామానికి అధ్యక్షురాలుగా సరస్వతి ఉపాధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, అమలాపురం గ్రామానికి అధ్యక్షుడిగా షేక్ ఇబ్రహీం,ఉపాధ్యక్షుడిగా లింగన్న, కరివేన గ్రామానికి అధ్యక్షుడిగా ప్రదీప్, ఉపాధ్యక్షుడిగా వీరన్న, ఇంద్రేశ్వరం గ్రామానికి అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, రమేష్ యాదవ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రేమతత్వమే క్రీస్తు సందేశం : కమిషనర్

నగరపాలక కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రేమతత్వమే క్రీస్తు సందేశమని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం నగర పాలక కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందిచే ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు, కమిషనర్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ముందుగా సిలోహు చర్చి పాస్టర్ అప్పునాజ్ వాక్య సందేశమిచ్చి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, క్యాండిల్స్ వెలిగించి క్రీస్తు జననాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే కమిషనర్ ఉద్యోగులకు ముందొస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తోటి వారిని ప్రేమించడమే యేసు క్రీస్తు లోకానికి చూపిన మార్గమని, శాంతి, సమానత్వం కోసం ఏసు క్రీస్తు చెప్పిన బోధనలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. క్రీస్తు దీవెనలతో నగర ప్రజలు సుఖ సంతోషములతో ఆయురారోగ్యములతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆర్ఓలు ఇశ్రాయేలు, జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ శేషసాయి, సూపరింటెండెంట్లు స్వర్ణలత, సుబన్న, రామక్రిష్ణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, కార్యదర్శి నాగరాజు, ఇతర సిబ్బంది మురళీ, కృష్ణమోహన్, సూరరంగా బాబు, రవి, అంజాద్ బాష, వీరకుమార్, మన్సూర్, రాజు, రాము, అమర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయం

విశాలాంధ్ర -హొళగుంద : హొళగుంద అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం 41 రోజుల తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గత నెల మూడో తేదీన స్వామి వారి ఆలయంలో కొత్తగా గణేష్ మూర్తిని ప్రతిష్టాపించారు. అని అందువల్ల స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకంతో పాటు ఇతర పూజలు ఘనంగా జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులతో స్వామివారి ఆలయం కిటకిటలాడింది

క్రీస్తును ఆరాధించడమే నిజమైన క్రిస్మస్

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఏసుక్రీస్తును ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని హైదరాబాద్ కి చెందిన ప్రముఖ దైవ వర్తమానికులు రిటైర్డ్ ఆర్ ఐ ఓ రామసుబ్బన్న అన్నారు. శుక్రవారం రాత్రి ఆదోని పట్టణం జె బి గార్డెన్లో క్రైస్తవ ఉద్యోగులు వృత్తి నిపుణులు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య ప్రసంగికుడిగా ఆర్ఐఓ రామ సుబ్బన్న అతిథులుగా డీఈవో శామ్యూల్ పాల్, ఇంటర్నేషనల్ డ్యామ్ ఎక్స్పర్ట్ తారాపురం సుధాకర్ ,డిఎస్పి సోమన్న, టూ టౌన్ సీఐ సూర్య మోహన్ రావు, డి సి డి ఓ స్నేహ లత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సమస్త మానవాళి పాపపరిహారార్థం కోసం మానవ రూపంలో ఈలోకంలో జన్మించారన్నారు. ఆయన పుట్టుక ఈ లోకానికి వెలుగన్నారు. ఆయన చూపిన ప్రేమ, దయాగుణం ప్రతి ఒక్కరూ కలిగి జీవించాలని సూచించారు.చంద్రశేఖర్ టీం క్రైస్తవ గీతాలను ఆలపించారు. అనంతరం అతిథులు క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ ఉద్యోగులు వృత్తిని పుణులు లుర్ధయా, సుధాకర్, న్యూటన్ రాజు, సునీల్ రాజ్ కుమార్, సంగటి దేవదానం, ఆరెకల్ దేవదాస్, ఆదిమూర్తి, చిన్న, మధు, చెన్నయ్య అమర్నాథన్, పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప మలదారులు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ఏకశిల పదినెట్టాంబడి అయ్యప్ప ఆలయ ఆవరణ నుంచి దాదాపు 40 మంది అయ్యప్ప మాలధారులు శబరిమలకు శనివారం బయలుదేరారు. స్థానిక ఆలయంలో గురుస్వాములు రాయుడు, వందవాసి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని పదునెట్టాంబడి ఎక్కి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శబరిమల యాత్ర చేపట్టారు.

ఎన్నికలు ఏకగ్రీవం..టీడీపీ నేతల సంబరాలు

విశాలాంధ్ర-గూడూరు: సాగునీటి సంఘాల్లో టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలో ఎన్నికల అధికారులు తహసిల్దార్ కే రామాంజనేయులు, పి ఆర్ ఏ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ముందుగా టీసీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మధ్యాహ్నం మూడు గంటల తర్వాత చైర్మన్ ఎంపికను అధికారులు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఐదు స్థానాల్లో డి విష్ణువర్ధన్ రెడ్డి సూచించిన వారికి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు దక్కాయి. దీంతో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ఎస్సై తిమ్మయ్య గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కే రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు గోపాల్ నాయుడు, సీనియర్ టీడీపీ నాయకులు రేమట వెంకటేష్, సృజన, పౌలు, చాంద్బాషా, విజయ్, కో ఆప్షన్ పుట్టపాశం రామాంజనేయులు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్ నగర్‌లో చోరి... వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలో చోరి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అర్బన్ సీఐ రాము, ఎస్సైలు హుస్సేన్ బాషా, వెంకట నారాయణలను పేర్కొన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని స్వరాజ్ నగర్ లో వి. ఆదిలక్ష్మీ బాడుగ ఇంట్లో ప్రస్తుత నివాసం ఉంటున్నారు. ఆమె 09.12. 2024 వ తేదీన 11.00 గంటలకు ఆత్మకూరు పోలీసు స్టేషన్‌కు వచ్చి వారు ఫంక్షన్ ఉన్నందున 07.12.2024 వ తేదీన సాయంత్రం తమ ఇంటికి తాళం వేసి వెళ్ళినారాని అయితే 09.12.2024 వ తేదీన ఇంటికి వచ్చి చూడగా తమ ఇంటికి తాళం తీసి ఉన్నదని తమ ఇంటి బీరువలోని బంగారు ఆభరణాలు 1.75 గ్రాములు కలిగిన 4 బంగారు ఉంగరాలు వాటి విలువ సుమారు రూ.40,000వేలు, ఆరు జతల బంగారు కమ్మలు వాటి విలువ సుమారు రూ.50వేలు, 10 గ్రాములు ఒక బంగారు చైను దాని విలువ సుమారు రూ.30వేలు, 10 తులాల ఒక జత వెండి పట్టీలు వాటి విలువ సుమారు రూ.7వేలు, ఇంటి బయట పార్కు చేసిన డెస్టిన్ మోటార్ సైకిల్ ఏపీ 39-ఓయు-0091 దాని విలువ సుమారు రూ.43వేలు మొత్తము రూ.1,70,000/- కనపడలేదు అని ఫిర్యాదు చేసిన్నట్లు తెలిపారు. సదరు ఫిర్యాదు మేరకు ఆత్మకూరు ఎస్సై అయిన హుస్సైన్ బాష, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 249/2024 యు/ఎస్ 331(4),305(ఏ) బిఎన్ఎస్ గా నమోదు చేసినారు. కేసు దర్యాప్తు లో ఎస్సై నంద్యాల జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, ఆత్మకూర్ డిఎస్పి, సీఐ ఉత్తర్వుల మేరకు సాక్షులను విచారించి సీసీ కెమెరా సహాయంతో ముద్దాయిని గుర్తించి 14.12.2024 వ తేదీన మద్యాహ్నం 12.30 గంటలకు పై కేసులో ముద్దాయి అయిన షేక్ ఖాదర్ బాష, గుండు, వయస్సు 32 సంవత్సరాలు, తండ్రి లేట్ నూర్ బాష, ఇంటి నంబర్ 1-, గరీబ్ నగర్, ఆత్మకూరు టౌన్ మండలం, నంద్యాల జిల్లా అతన్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 4 బంగారు ఉంగరాలు, 1.75 గ్రాములు, రెండు జతల బంగారు కమ్మలు సుమారు, 10 గ్రాములు ఒక బంగారు చైను 10 గ్రాములు, ఒక జత వెండి పట్టీలు 10 తులాలు, స్కూటీ రిజిస్టర్ నెం .ఏపీ 39 ఓయూ 0091, మొత్తం విలువ రూ. 1,45,000/- లు ను స్వాదీన పరచుకోవడమైనదన్నారు. ముద్దాయిని రిమాండ్ పంపడం జరుగుతుందన్నారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరచిన ఇన్స్పెక్టర్ రాము, ఎస్సైలు హుస్సేన్ బాషా, వెంకట నారాయణలను, సహకరించిన సిబ్బంది ఏఎస్ఐ సంజీవుడు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు బాలకృష్ణ, మౌలాలి, లక్ష్మణ్, మదార్ సాహెబ్, శివరాముడు, రవి కుమార్ లను ఆత్మకూరు డిఎస్పి రామంజీ నాయక్ ప్రశంసించినారు.

ఘనంగా జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లాన్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి. శనివారం జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా అంతటా 21 బెంచ్ లను ఏర్పాటు చేశారు. (కర్నూలు హెడ్క్వార్టర్ -5 బెంచెస్, మండలలో- 16) కర్నూలు హెడ్క్వార్టర్ - 5 ప్రేసైడింగ్ ఆఫీసర్స్ పి.పాండురంగ రెడ్డి, 6 వ అదనపు జిల్లా జడ్జి, లక్ష్మి నరసింహ రెడ్డి , పి.దివాకర్, అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), ఎం.సరోజనమ్మ, సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), జి.వందన , రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలా జాతీయాలోకాదలతో నిర్వహించడం కచ్చిదారులకు ఎంతో ఉపయోగకరంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. లోక్ అదాల త్ అయిన కేసులను అపిల్ కూడా వెళ్లే పరిస్థితులు లేదన్నారు. ఈ కార్యక్రమంలో వై. జయ రాజు, పి.శివ సుదర్శన్, బి.సుధారాణి,నామినేటెడ్ సభ్యులు,, న్యాయవాదులు, కర్నూలు ఎన్ వెంకట రావు, డి. మధుసూదన్ రావు, ప్యానెల్ లాయర్స్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు నిషేధించాలి

విశాలాంధ్ర-బనగానపల్లె : సంక్రాంతిలోగా బనగానపల్లెలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర మంత్రి వర్యులు బీసీ జనార్థన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిర రెడ్డి చేపట్టిన నా బనగాపపల్లె - నా ఆరోగ్యం కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయడంతో పాటు వీధుల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తాజాగా బనగానపల్లె పట్టణంలోని మార్కెట్ దగ్గర బహిరంగ ప్రదేశంలో ఉన్న చెత్తను బీసీ ఇందిర రెడ్డి స్వయంగా దగ్గరుండి క్లీన్ చేయించారు. అంతే కాకుండా అక్కడ ఓ ట్రాక్టర్ ట్రాలీని ఏర్పాటు చేసి, ఇక నుంచి ఖాళీ స్థలంలో చెత్త వేయకుండా...ప్రతి ఒక్కరూ ట్రాక్టర్ ట్రాలీలో వేయాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో కూడా ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ గ్లాసులు వేయద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, ముస్లిం మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు రాయలసీమ సలాం, టీడిపి కార్యకర్తలు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - నందవరం : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తహశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సాగునీటి సంఘం చిన్నకొత్తిలి డిస్ట్రిబ్యూటర్ (డబ్ల్యూయుఏ)ఎన్నికలలో టీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. కూటమి ప్రభుత్వానికి చెందిన డబ్ల్యూయుఏ 31వ ప్రెసిడెంట్ గా మాజీ ఎంపీపీ కీ శే చిన్న నరసింహారెడ్డి కుమారుడు ఎన్ గోవర్ధన్ రెడ్డి, 32వ ప్రెసిడెంట్ గా బి. వీరేష్, నందవరం 33వ ప్రెసిడెంట్ గా అమర్నాథ్ రెడ్డి గురజాల, 34వ అయ్యన్న ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ లు,వైస్ ప్రెసిడెంట్ లు,టీసీ మెంబర్లు ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి శాలువ కప్పి పూలమాలవేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, మాచాని శివశంకర్, ధర్మపురం గోపాల్, ముగతి భార్గవ్ యాదవ్, గట్టాల రంగన్న, కొండారెడ్డి, కాపు వీరారెడ్డి, చిన్నదావీదు, ఏసేపు, ఆంధ్రయ్య, బుడ్డ రంగన్న, చాకలి రామకృష్ణ, టిడిపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక సిఎస్ఐ స్కూల్ ఆవరణం నందు 1981, 91 విద్యా సంవత్సరంలో చదువుకున్నటువంటి పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నియోజవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్వచ్ఛందంగా నియోజవర్గ ప్రజలు రక్తదానం చేశారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరంలో సిఎస్ఐ స్కూల్లో చదువుకున్న పేదలకు, మధ్యతరగతి రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రజలకు ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందనీ పూర్వపు విద్యార్థులు శ్రీధర్ రెడ్డి, నెట్టూరి సతీష్, వాసు, రత్నాకర్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఈసీజీ, టుడి ఏ కో, కంటి పరీక్షలు, బీపీ షుగర్ పరీక్షలు, నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ వైద్య శిబిరానికి కర్నూల్ లోని ప్రముఖ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్య నిపుణులు వచ్చి ప్రజలకు ఉచితంగా సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు, సిఎస్ఐ సంఘ పెద్దలు, రిటైర్డ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఆధ్యాత్మిక కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : సంత్ సదానందగిరి స్వామీ మహారాజ్ గారిచే శనివారం స్థానిక వెంకాయపల్లె లోని రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వ్యవహరించిన సదానందగిరి స్వామీ మహారాజ్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు,మెలుకువలు ఎలా సంపాదించుకోవాలి అన్న విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చదువులో నైపుణ్యం ఎలా సాధించలో తెలిపారు. ధ్యానం,యోగా ద్వారా ఆత్మస్థైర్యంతో విద్యలో సాధికారికత సంపాదించవచ్చు అన్నారు. ఆరోగ్యంగా ఉంటే మనం దేనినైనా సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆధ్యాత్మికవేత్తపిరమిడ్ బ్రహ్మరిషి డాక్టర్ బి.వి. రెడ్డి (పిరమిడ్ ప్రెసిడెంట్) వారు విచ్చేశారు. ఈ కార్యక్రమం రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు పుల్లయ్య గారి అధ్యక్షతన నిర్వహింపబడింది.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల యందు కూడా ఆసక్తిని పెంచుకొని తద్వారా మంచి ఫలితాలను సాధించాలని ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజీ డైరెక్టర్ చంద్రమౌళి కోరారు. కాలేజీలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డెమాన్ గ్రామము నందికొట్కూరు మండలం కు చెందిన గణిత ఉపాధ్యాయులు డి. ఈశ్వరయ్య, ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి దేవి మరియు విద్యా కమిటీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్ గార్లకు 9వేల విలువైన క్యారం బోర్డు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లో కూడా రాణించవలసిన అవసరం ఉంది అని, క్రీడలలో మంచి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఉన్నత చదువులలో మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్ సదుపాయం కలదు అని అందువల్ల విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో కూడా రాణించాలని ఆయన కోరారు. తన గురువైన గణిత ఉపాధ్యాయులు ఈశ్వరయ్య గారి కోరిక మేరకు విద్యార్థు లకు క్రీడా సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి దంపతులు పాల్గొని క్రీడా సామాగ్రిని పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరము ఉపాధ్యాయ బృందం చంద్రమౌళిని చిరు సత్కారంతో కృతజ్ఞతలు తెలిపారు.